జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 30-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 139 పేజీలు: 8 వెల : రూ.7



* రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
* ఒడిశా రశీదులతో ఆంధ్రాలో తవ్వకాలు, తరలింపు
* కొత్తూరు మీదుగా రోజులు పెద్ద సంఖ్యలో ఇసుక రవాణా
* అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలం
* ఇసుక విషయంలో కలమట, మామిడి అనుచరుల మధ్య రచ్చరచ్చ




# ఇసుక అక్రమార్కులకు.. నేతల అండ





**కొత్తూరు, సెప్టెంబరు 30 (వార్త):** అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో విఫలమైందన్న విమర్శలు ఉన్నాయి. అధికార పార్టీ నేతల అండదండలు ఉండడంతో కొందరు ఇసుకను అక్రమంగా తరలిస్తూ కాసులు చేసుకుంటున్నారు. పోలీసులు ఇసుక తవ్వకాలను అడ్డుకుంటున్నా ఎమ్మెల్యే పేరు చెప్పి తప్పించుకుంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లోనైతే ఏకంగా ఎమ్మెల్యేలే ఎవరెవరు ఇసుక తవ్వాలన్న దానిపై ఆదేశాలిస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. గత కొద్ది రోజుల క్రితం పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ఆకులతంపర నుంచి తప్పుడు ఒడిశా రశీదులతో ఆంధ్రాకు ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా స్థానిక యువకులు అడ్డుకున్నారు. అలాగే ఇసుకను తరలిస్తుండగా టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ సైతం అడ్డుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు సైతం ఆయన ఫిర్యాదు చేశారు. మామిడి అనుచరులు కొందరు ఇసుకను తవ్వేస్తున్నారని, వారికి ఎమ్మెల్యే అండదండలు కూడా ఉన్నాయని పలువురు అనుకుంటున్నారు. సోమవారం వేకువ జామున పార్వతీపురం మన్యం జిల్లాలోని భామిని మండలం తాలాడ నుంచి తప్పుడు ఒడిశా రశీదులతో ఆంధ్ర ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఏడు లారీలను కొత్తూరు మండలంలో కొందరు అధికార పార్టీ నాయకులు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కి అప్పగించారు. పోలీసులు ఈ ఏడు లారీలపై కేసు కూడా నమోదు చేశారు. అయితే ఈ అక్రమ ఇసుక రవాణా తరలింపులో కొందరు అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల హస్తం ఉందని పలువురు చెబుతున్నారు. రాత్రి వేళల్లో కొత్తూరు అంబేద్కర్ జంక్షన్ కూడలి నుంచి వందలాది లారీలతో ఇసుక తరలిపోతోంది. అయితే అధికారులు మాత్రం ఇసుక తరలిపోవడం లేదని చెబుతుండడం గమనార్హం.

---



## కొత్తమ్మతల్లి ఉత్సవాలకు సర్వం సిద్ధం

* నేటి నుంచి రెండు రోజులు పాటు జాతర
* 400 మంది పోలీసులతో బందోబస్తు
* ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి, అధికారులు

3లో

# చోరీల నియంత్రణకు.. ప్రత్యేక బృందాలు



* రాత్రి వేళల్లో పకడ్బందీగా బీట్ సిస్టం
* జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్
* మూడు కేసుల్లో దొంగ అరెస్టు
* పూర్తిస్థాయిలో ప్రాపర్టీ రికవరీ చేశాం
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 30 (వార్త):** జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. గార పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిని చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశామన్నారు. మూడు కేసుల్లో దొంగిలించిన ప్రాపర్టీని పూర్తిగా రికవరీ చేశామని తెలిపారు. 85 గ్రాముల బంగారం, 1 కేజి వెండి వస్తువులను ముద్దాయి నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే లావేరు పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పూట ఓ ఇంట్లో దొంగతనం చేసి పట్టుబడిన ముద్దాయి నుంచి పదహారున్నర తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశామన్నారు. నగదును రికవరీ చేయాల్సివుందని చెప్పారు. వాహన దొంగతనాలు, ఇళ్లలో, ఆలయాల్లో జరుగుతున్న నేరాలకు సంబంధించి ఇప్పటికే ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఆయా బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టి నేరస్థులను పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. రాత్రి వేళలో పకడ్బందీగా బీట్ సిస్టం అమలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉదయం, సాయంత్రం జన సమూహం, వ్యాపార సముదాయాలు, గృహ సముదాయాలు వద్ద విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. శ్రీకాకుళం సబ్ డివిజన్ డీఎస్పీ వివేకానంద పర్యవేక్షణలో గార పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన మూడు కేసులను చాకచక్యంగా ఛేదించగలిగామన్నారు. ఈ కేసుల ఛేదనలో సీఐ పైడిపు నాయుడు, ఎస్సై జనార్దన రావు, సిసిఎస్ స్టేషన్ ఎస్ఐ గపూర్, పోలీస్ కానిస్టేబుల్ రవికుమార్, జగదీష్, బాలకృష్ణ, లావేరు పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన కేసులో ప్రతిభ కనబరిచిన సీఐ ఎం.అవతారం, లావేరు ఎస్సై లక్ష్మణరావు, క్లూస్ టీమ్ ఎస్ఐ భరత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ సింగ్, విజయ్ ఆనంద్ కుమార్, పోలీసు కానిస్టేబుల్ కే.లక్ష్మణరావులను ఎస్పీ అభినందించారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## అరసవల్లిలో మహాలింగార్చన

**అరసవల్లి, సెప్టెంబరు 30 (వార్త):** ఆరోగ్య ప్రదాత సూర్య నారాయణ స్వామి వారి అనివెట్టి మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆలయ వేదపండి తులు అర్చకుల ద్వారా మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈవో వై.భద్రాజి, ఆలయా ధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్ 1,2 తేదీలలో వేకువజామున సూర్యోదయ సమయంలో మంగళ, బుధవారాల్లో సూర్యకిరణాలు నేరుగా స్వామి వారి మూలవిరాట్‌ను తాకే అవకాశముందని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో వై.భద్రాజి తెలిపారు.



## ఈవీఎం గోదాముల తనిఖీ


**శ్రీకాకుళం, సెప్టెంబరు 30(వార్త):** త్రైమాసిక తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఈవీఎం గోదాములను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సిబ్బందితో తెరిపించి పరిశీలించారు. అనంతరం వాటికి తిరిగి సీళ్లు వేయించారు. ఎన్నికల్లో వినియోగించిన, రిజ ర్వులో ఉంచిన ఈవిఎంలను సీరియల్ నెంబర్, నియోజకవర్గాల వారీగా ఏ ఏ ప్రదేశాల్లో ఉంచారనే విషయాన్ని డిఆర్ఓ అప్పారావును అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గోదాముల ప్రక్కన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పీఎంజే బాబు (టిడిపి), సురేష్ సింగ్ (బిజెపి), రౌతు శంకరరావు (వైకాపా), రట్టి ప్రకాష్ రావు (సిపిఎం), కేఎల్ఎస్ కుమారి (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

**శ్రీకాకుళం, సెప్టెంబరు 30(వార్త):** ఓటర్ల జాబితా రూప కల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకారం అందించాలని జిల్లా రెవె న్యూ అధికారి అప్పారావు అన్నారు. ఈవీఎం గోదాముల పరిశీలన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన మాట్లా డుతూ సాధారణ ఓటర్ల జాబితా రూపకల్పనపై షెడ్యూల్ ప్రకారం అధికారులు పనిచేస్తున్నారని, బిఎల్ఓలతో బిఎల్ఏలు సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరం ఉందని కోరారు. ఆయా పార్టీల ప్రతినిధులు, గ్రామ స్థాయిలో నూతన ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ స్టేషన్ల మార్పు అంశా లపై పలు సందేహాలను డిఆర్ఓ దృష్టికి తీసుకురాగా అందుకు ఆయన స్పం దించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలువురు తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, సీ సెక్షన్ కార్యాలయ సిబ్బంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఉన్నత ప్రతిభతో జాతీయ స్థాయి చేరుకోవాలి

**శ్రీకాకుళం/ఎచ్చెర్ల, సెప్టెంబరు30(వార్త):** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఐఐఐటి విద్యార్థులు జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్ పోటీల్లో 20 మంది విద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఐఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ అన్నారు. వీరందరినీ ప్రొఫెసర్ బాలాజీ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఉన్నత ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి ఎదగాలన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ముని రామ కృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి, క్యాంపస్ 2లో ఇంచార్జీ సాగర్, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, డీన్ వెల్ఫేర్ గేదెల రవి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సంగీతం అధ్యాపకులు దన్నాన శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



# 3 నుంచి 21 వరకూ టెట్

- ఆన్‌లైన్ ద్వారా పరీక్షల నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం,సెప్టెంబర్30(వార్త):** జిల్లాలో టెట్ నిర్వహణ ఈ నెల 3 నుంచి 21 వరకూ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. టెట్ పరీక్షలు ఆన్ లైన్ ద్వారా నిర్వహణ జరుగుతుందన్నారు. ఎచ్చెర్లలో రెండు పరీక్ష కేంద్రాలు, నరసన్నపేటలో ఒక పరీక్ష కేంద్రంచ బరం పురంలో మూడు పరీక్ష కేంద్రాలలో నిర్వహణ జరుగుతుందన్నారు. ఎచ్చెర్లలో శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలోను, శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలోను, నరసన్నపేటలో గొట్టిపల్లి దగ్గర కోర్ టెక్నాలజీ కళాశాలలో జరుగుతాయన్నారు. బరంపురంలో అయాన్ డిజిటల్ జోన్ కాలికట్ కళాశాలలో ఒక పరీక్ష కేంద్రం, రెండవ కేంద్రం చాండీపథర్, ఎస్.ఎం.ఐ.టి. డిగ్రీ ఇంజనీరింగ్ ఆన్ లైన్ ఎగ్జామినేషన్ సెంటర్ కళాశాలలోను, మూడవ కేంద్రం బృందాబన్ బిహార్ అంకూష్ పూర్ ఎస్.ఎం.ఐ.టి. ఆన్‌లైన్ ఎగ్జామినేషన్ సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ నిరంతరాయంగా ఉండాలని, పోలీసు శాఖ బందోబస్తు, ఆర్టీసి విద్యార్థులకు సరిపడ బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య శాఖ ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కొరకు 9703148269, 7989139860, 9494094904, 9177975250 నంబర్లను కాంటాక్ట్ చేయవలసినదిగా తెలియజేశారు.



## అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోండి

అర్జీలు పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికను సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అర్జీ దారులు నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విభిన్న ప్రతిభా వంతులు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, విద్యా శాఖ, ఎక్సైజ్, తదితర శాఖలకు సంబంధించి ఆయన అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, డిప్యూటీ సిఈఓ వెంకటరామన్ లు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన వేదికలో 168 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై విమర్శలు హాస్యాస్పదం

### జనసేన నాయకుడు కోత పూర్ణచంద్రరావు



**పలాస, సెప్టెంబర్30 (వార్త):** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ప్రాయశ్చిత దీక్ష చేపట్టారని దీనిపై మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు పవన్ పై వ్యక్తిగత దూషణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్, జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు అన్నారు. సోమవారం కాశీబుగ్గలో విలే కరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి అధిష్టానం మెప్పుకోసం డాక్టర్ అప్పలరాజు ప్రాకులాడుతున్నారని ఆయన చేసిన వ్యాఖ్యలను వైసీపీ శ్రేణులు కూడా పెదవి విరుస్తున్నారని అన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ప్రాయశ్చిత్త దీక్షతో సనాతన ధర్మాన్ని పాటించారని దీనిపై అప్పలరాజు వ్యక్తిగతంగా దూషణలు చేయడం గురువింద గింజ సామెత గుర్తు చేసిందన్నారు. డాక్టర్ అప్పలరాజు రాజకీయంగా విమర్శలు చేయాలే తప్పా, వ్యక్తిగతంగా విమర్శలు తగదని ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి ఎవరైనా వ్యక్తిగత విమర్శలు చేస్తే డా.అప్పలరాజు జీర్ణించుకోగలడా అని ప్రశ్నించారు.

## డీఎస్‌వోగా సూర్య ప్రకాషరావు



**శ్రీకాకుళం,సెప్టెంబర్30(వార్త):** జిల్లా పౌర సరఫరాల అధికారిగా జి.సూర్య ప్రకాషరావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన విశాఖపట్నం డియస్‌ఓ పనిచేస్తూ బదిలీపై శ్రీకాకుళం వచ్చారు.



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉదారత

**పలాస, సెప్టెంబర్ 30(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నబడం జిల్లా పరిషత్ హైస్కూల్ కి సుమారు ఆరు లక్షల విలువచేసే రెండు కంప్యూటర్లు, రెండు బీరువాలు, 20 టేబుల్లు, 20 కుర్చీలు మొదలగు సామాగ్రిని అందించి తన ఉదాహరణ చాటుకుంది. ఈ కార్యక్రమంలో పలాస ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ వి.సూర్యనారాయణ పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణ టీడీపి అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బడ్డ నాగరాజు ఉపాధ్యాయులు, సిబ్బంది వార్డు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సత్తా చాటిన సిక్కోలు యువతి

**పలాస, సెప్టెంబర్ 30(వార్త):** రాష్ట్రస్థాయి అండర్ 14 కబడ్డీ క్రీడల్లో సిక్కోలు యువతి సత్తా చాటింది. పలాస మండలం మామిడి మెట్టు పంచాయితీ రంగోయి గ్రామానికి చెందిన డొక్కరి వర్షిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగోయిలో 8వ తరగతి చదువుతూ క్రీడలపట్ల ఆసక్తితో తన తల్లి జ్యోతి, మేనమామ రాపాక గురుమూర్తి ప్రోత్సాహంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి లక్ష్మణరావు, పిఈటి ప్రేమచంద్ క్రీడ శిక్షణలో ఎన్నో అవార్డులు అందుకుంటూ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలిక విభాగం లో కబడ్డీలో ఎంపిక అయ్యి సత్తా చాచింది. ఈ సందర్భంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమరావు, పాఠశాల సిబ్బంది, గ్రామ సర్పంచు లక్ష్మీ కుమారి, సూర్య, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బద్రి వాణి, కమిటీ సభ్యులు, స్థానిక యువజన సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రజలు వర్షిణీని అభినందించారు.

# కూటమి ప్రభుత్వంతో సర్పంచులకు పూర్వ వైభవం

- ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 30(వార్త):** సుదీర్ఘమైన లక్ష్యం, ఆశయం, ఆదర్శంతో పోరాటం సాగించే పోరాటయోధుడు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవివి రాజేంద్రప్రసాద్ అన్నారు. నగరంలోని ఆనందమయి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే గొండు శంకర్ సన్మాన కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడుగా ఉంటూ శాసన సభ్యునిగా విజయం సాధించిన గొండు శంకర్ చాంబర్‌లో ఉండడం మనకు గర్వకారణమన్నారు. శంకర్ ఎమ్మెల్యే అయ్యారు అంటే రాష్ట్రంలోని సర్పంచ్‌లు అందరూ ఎమ్మెల్యే అయినట్టే అని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన శంకర్ తాను వేసిన తొలి అడుగు తొలిమెట్టు మర్చిపోలేదని తెలిపారు. లక్ష్య సాధనలో అర్జునుడి మల్లె తన పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. నిజాయితీ, చిత్తశుద్ధితో ఉద్యమాల్లో రాణించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సర్పంచులకు సంబంధించిన నిధులను సకాలంలో విడుదల చేస్తూ సర్పంచులకు పూర్వ వైభవం తీసుకొస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4500 కోట్లు మంజూరైందని చెప్పారు. త్వరలోనే 1300 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా మంజూరు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ తాను ఎప్పటికీ పంచాయతీరాజ్ ఛాంబర్ కుటుంబ సభ్యుడినేనని తెలిపారు. పంచాయతీరాజ్ ఛాంబర్ ఎంతో ప్రతిష్టమైనదని, దీని ద్వారా భవిష్యత్తులో ఎందరో నాయకులు తీర్చిదిద్దబడతారని పేర్కొన్నారు. ఈ గ్రామానికి వెళ్లిన ఛాంబర్ సభ్యులు కనిపిస్తే తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని చెప్పారు. పంచాయతీరాజ్ ఛాంబర్ క్రమశిక్షణకు మారుపేరు అని తెలిపారు. తనకు పోరాటపటిమ నేర్పిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్‌లో క్రమశిక్షణ తనకు ఎంతగానో ఇష్టమని చెప్పారు. పంచాయతీరాజ్ ఛాంబర్ లోని సభ్యుల ఆదరణ, ఆశీస్సులతోనే తాను విజయం సాధించగలిగానని చెప్పారు. మార్కు ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు శంకరన్న అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులను తయారు చేసే పరిశ్రమని అందులో ఒక గొప్ప పోరాట యోధులు రాజేంద్రప్రసాద్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, వానపల్లి ముత్యాలరావు, చింతకాయల ముత్యాలు, రాష్ట్ర కార్యదర్శి గేదుల రాజారావు, చిత్తూరు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాల పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, భానోజీ నాయుడు, బుర్ర నాగరాజు, సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు అప్పలనాయుడు, రౌతు శ్రీనివాస్



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మీకోసం అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 30 (వార్త):** ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో ప్రజలు వినతులు ద్వారా తెలిపే ప్రజా ఫిర్యాదులను పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో పూర్తి స్థాయిలో త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక "మీకోసం"కార్యక్రమంలో భాగంగా 68 ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమ స్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. మీకోసం కార్యక్రమానికి 68 అర్జీలు స్వీకరించారు.



# క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

* క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలి * రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం * ఉత్సాహంగా సాగిన మ్యాచ్‌లు

**టెక్కలి/కోటబొమ్మాళి,సెప్టెంబర్30(వార్త):** క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాల నేపథ్యంలో కోటబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను మంత్రి ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. జిల్లాలో ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగిస్తే బాగా రాణిస్తారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో కూడా సత్తా చాటాలన్నారు. ఈ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో 21 ఆహ్వానిత జట్లు పాల్గొన్నాయి. తొలుత గుంటూరు-టెక్కలి, శ్రీకాకుళం-ఇచ్ఛాపురం జట్ల మధ్య సాగింది. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, టెక్కలి సిఐ శ్రీనివాసరావు, కోటబొమ్మాళి ఎస్ఐ సత్యన్నారాయణ, కొత్తమ్మతల్లి ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ బోయిన గోవిందరాజులు, కల్లి లక్ష్మణరెడ్డి, నాగయ్యరెడ్డి, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, మాజీ సర్పంచ్ లక్ష్మణరెడ్డి, నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.







## స్కూల్ గేమ్స్ పోటీలకు పోలవరం విద్యార్థులు

**టెక్కలి, సెప్టెంబర్ 30 (వార్త):** జిల్లా స్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ పోటీలలో పోలవరం విద్యార్థులు తమదైన ప్రతిభ కనబరిచి వివిధ క్రీడాంశాలలో ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియమ్స్ తెలియజేశారు. రగ్బీ క్రీడాంశంలో కే కావ్య, కే శిరీష, జి జస్వంత్, జి భాస్కర్, కే అభిషేక్, ఏ వరుణ్, నెట్బాల్ క్రీడాంశంలో బి నవదీప్, ఎస్ కిషోర్, జి సంతోష్, ఎస్ ప్రవీణ్, ఎం గురు ప్రసాద్, కాజల్ సాహూ ఎంపికయ్యారు. అలాగే రోప్ స్కిప్పింగ్ క్రీడాంశంలో వి కిరణ్, జూడో క్రీడాంశంలో కే కిరణ్, ఎం నవీన్, జి భాస్కర్, జి జస్వంత్, యస్ కిషోర్, కె కావ్య, జి ప్రమిత జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయ్యి రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోతున్నారని వ్యాయామ ఉపాధ్యాయుడు జగదీశ్వరరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ఆదివాసీ మహిళల జీవితాలపై అధ్యయనం

*ప్రగతిశీల మహిళా సంఘం ప్రతినిధులు *గిరిజన గ్రామాల్లో పర్యటన

**మందస, సెప్టెంబరు 30(వార్త):** ఆదివాసీ మహిళల జీవితాలపై అధ్యయనం చేయడానికి ప్రగతిశీల మహిళా సంఘం గిరిజన గ్రామాలలో పర్యటించింది. పీఓడబ్ల్యు రాష్ట్ర కార్యవర్గం అధ్యక్షురాలు ఆర్. గంగాభవాని, రాష్ట్ర కార్యదర్శి పి.పద్మ, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, జిల్లా కోశాధికారి బర్ల జానకమ్మలు మందస, పలాస మండలాల్లో గల గిరిజన గ్రామాలలో పర్యటించారు. ఆదివాసీ గ్రామాల అధ్యయనంలో భాగంగా మహిళల జీవన విధానంపై ఆదివాసీ గ్రామాల్లో ప్రగతిశీల మహిళా సంఘం ప్రతినిధి బృందం పర్యటిస్తూ మహిళల జీవన విధానాన్ని అధ్యయనం చేశారు. మందస మండలంలో కొండలోగాం, బంసుగాం, కిల్లోయి, పలాస మండలంలోని లొత్తూరు, పెదగంతారు, చిన్నగంతారు, పెద్దపల్లియ, జెన్నాసాయి, చింత వీధి, తుసరాడ గ్రామాల్లోని మహిళల జీవన విధానం మౌలిక వసతులను పరిశీలించారు. ఏజెన్సీ గ్రామాల్లో మౌలిక వసతుల లేక, ఉపాధి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తుసరాడ గ్రామంలో బడిఈడు పిల్లలు ఐదు సంవత్సరాల తర్వాత స్కూలుకు వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో గల జెన్నసాయి నడవాల్సి వస్తోందన్నారు. చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని, విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మినీ బస్సులను ఏర్పాటు చేసి స్కూలుకు తీసుకెళ్లే వాతవరణం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పోడు భూములు బాగు చేయడానికి ఉపాధి కూలీ 200 రోజులు పని దినాలు రోజుకి 600 చొప్పున ఇవ్వాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను దగ్గరలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యవర్గంతో పాటు ఏజెన్సీ గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.






## నీలమణి దుర్గా హుండీ ఆదాయం రూ.2,48,773

**పాతపట్నం, సెప్టెంబర్ 30 (వార్త):** ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం పాతపట్నంలో వెలసిన శ్రీనీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానంలోని హుండీని సోమవారం దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు, భక్తులు సమక్షంలో లెక్కించారు. 30 రోజులకు గాను రూ.2,48,773 ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ అధికారులు రవికుమార్, ఆలయ ఈఓ వాసుదేవరావు మీడియాకు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు తోనంగి రాజేష్, గానుగుల సంతోష్, వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.






# కొత్తమ్మతల్లి ఉత్సవాలకు సర్వం సిద్ధం

* నేటి నుంచి రెండు రోజులు పాటు జాతర
* 400 మంది పోలీసులతో బందోబస్తు
* ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి, అధికారులు

**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, సెప్టెంబర్ 30 (వార్త):** కోటబొమ్మాళి మండల కేంద్రంలో అక్టోబర్ 1 నుంచి 3వ తేదీవరకు నిర్వహించనున్న కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు కోసం కోటబొమ్మాళి ముస్తాబైంది. కోటబొమ్మాళి పెద్దచెరువు నుంచి కొత్తపేట జంక్షన్ వరకు విద్యుద్దీపాలంకరణ, ఫ్లెక్సీలు, కటౌట్లు భారీగా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఉత్సవాలు రాష్ట్ర స్థాయి ఉత్సవాలుగా ప్రభుత్వం నిర్వహించటంతో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో 8 మంది సిఐలు, 28 మంది ఎస్ఐలు, 400మంది పోలీస్ సిబ్బందిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు సిద్ధం చేశారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఉచిత ప్రసాదం అందజేసేందుకు ఏర్పాట్లు చేశామని ఈవో వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు.

## ఎర్రచెరువు ఆక్రమణలు తొలగించండి



**పాతపట్నం, సెప్టెంబర్ 30 (వార్త):** ప్రజా అవసరాల కోసం రహ దారుల నిర్మాణం పేరుతో పర్యావరణ విధ్వంసం చేయడం సరికాదని, ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని బి.నారాయణ మూర్తి అన్నారు. సోమవారం స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ అచ్చుతాపురం సమీపంలో గల సర్వే నెంబర్ 16-1లో 5.08 ఎకరాల విస్తీర్ణంలో గల ఎర్ర చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి ఆ చెరువును కాపాడటం జరుగుతుందన్నారు. గతంలో ఈ చెరువు సందర్శన సమయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హామీ ఇచ్చారని, ప్రస్తుతం ప్రజల కోసం రహదారి నిర్మాణం అనే పేరుతో ఈవిధంగా రహదారిని నిర్మించాలనుకొని పర్యావరణాన్ని విధ్వంసం చేయడం సరికాదని, ఎమ్మెల్యే పునరాలోచించాలన్నారు. ప్రభుత్వ సంపదను కొంతమంది అక్రమార్కులు అధికారుల సహాయ సహకారాలతో ఆక్రమించుకొని అమ్ముకుంటున్నారని, సర్వే నెంబర్లు మార్చి రిజిస్ట్రేషన్లు కూడా చేస్తున్నారని, వీటికి పంచాయతీ అధికారులు భవన నిర్మాణ అనుమతులు ఏవిధంగా మంజూరు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ఎర్ర చెరువు ఆక్రమణలు తొలగించాలని కోరారు.


## సంక్షేమ పథకాలపై ఇంటింటా సర్వే

**పలాస, సెప్టెంబర్ 30 (వార్త):** ప్రభుత్వం ప్రజలుకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు వీలుగా చర్యలు అధికారులు చేపడుతున్నారు. ఇందుకోసం ప్రతి ఇంటింట సర్వే కార్యక్రమం జరుగుతుంది. ఈ సర్వే వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఉన్న సిఎఫ్‌లకు బాధ్యతలు అప్పజెప్పారు. ఈ మేరకు గ్రామాల్లో గత రెండు రోజులుగా ఇంటింట సర్వే నిర్వహిస్తున్నారు. సంక్షేమ పథకాలు అమలు కోసం లబ్ధిదారులు వివరాలు నమోదు చేస్తున్నారు. ఇళ్ల కాలనీ, కొత్త పెన్షన్, భూమి. ఎంత ఉంది. రేషన్ కార్డు, తాగునీరు, కరెంట్ మీటర్, గ్యాస్, నిరుద్యోగులు, ఉద్యోగం ఉందా, డ్వాక్రా గ్రూపులో ఉన్నారా ఇలా 34 రకాల వివరాలు నమోదు చేస్తున్నారు. వివరాలను ఇంటిఇంటికి వెళ్లి కుటుంబం వివరాలు కూడ నమోదు చేస్తున్నారు. ఈ సర్వేకు గ్రామ సచివాలయం ఉద్యోగులకు సంబంధం లేకుండా కేవలం వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలోనే జరుగుతోంది. ఇలా సేకరించిన వివరాలను రోజు వారి కాశీబుగ్గ వెలుగు ప్రాజెక్టుకు అందజేస్తున్నారు. కూటమి సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలుకు ఈ సర్వే చేస్తున్నారు. అర్హులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ఈ సర్వే ఉపయోగ పడుతుందని పలువురు అన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## కిడ్నీ బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**ఇచ్చాపురం, సెప్టెంబర్ 30 (వార్త):** తిప్పనపుట్టుగ గ్రామానికి చెందిన లింగరాజు దోళాయి నాలుగు సంవత్సరాలు కిడ్నీ వ్యాధితో నుండి బాధపడుతున్నారు. అతని భార్య కూడా ఇదే వ్యాధితో బాధపడుతు ఇటీవలి మరణించారు. విషయం తెలుసుకున్న కాళీమాత సేవాసమితి సంస్థ తక్షణ ఆర్థిక సహాయంగా 10వేలు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు




## కాంట్రాక్టు, ఆప్కాస్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వండి

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 30 (వార్త):**

కాంట్రాక్టు, ఆప్కాస్ కార్మికులకు కనీస వేతనం కింద రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, పార్ట్ టైమ్ మొదలగు పేర్లతో ఉన్న పర్మినేంటతర కాంట్రాక్టు ఉద్యోగ,కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల హక్కులు సాధనకు సెప్టెంబర్ 30వ తేదీన 'డిమాండ్స్ డే' జరపాలని సిఐటియు అఖిల భారత పిలుపుమేరకు సోమవారం శ్రీకాకుళం కలక్టర్ కార్యాలయం వద్ద సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం జిల్లా పరిషత్‌లో మీ కోసంలో పాల్గొన్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, కె.రవి, జి.కృష్ణవేణి, ఎ.సావిత్రి, టి.కుమారి., ఎమ్.దమయంతి, ఎ.యుగంధర్, బి.తేజేశ్వరరావు, కె.గణపతి, ఎన్.సీతాలక్ష్మి, ఎమ్.సునీత, ఎస్.రాధాకృష్ణ, అజయ్, జి.ఎస్.రావు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు పటిష్ట పోలీసు బందోబస్తు

* భక్తులకు అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి
* ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి



**సంతబొమ్మాళి/కోటబొమ్మాళి, సెప్టెంబర్30 (వార్త):** మూడు రోజులు పాటు జరుగనున్న కొత్తమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ క్రేవీ మహేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం కోటబొమ్మలి పోలీస్ స్టేషన్ పరిధిలో బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి నిర్వహించవలసిన విధి విధానాలపై జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలన్నారు. మొత్తం బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి, రెండు షిఫ్టుల వారీగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందన్నారు. వృద్ధులు, వికలాంగులు నడవలేని వారికి ప్రత్యేకంగా దర్శనానికి అవకాశం కల్పించాలన్నారు. అవసరమైతే ప్రత్యేక వాహనాలు ద్వారా దర్శనానికి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ క్రమబద్ధంగా చేయాలన్నారు. భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేసి, ఎటువంటి తోపులాటకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునే విధంగా పోలీసులు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ ప్రదేశాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి భక్తులు తమ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేలా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసి సూచిక బోర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకంగా, భక్తులు దర్శనానికి వెళ్లే మార్గాలను సులభంగా గుర్తించే విధంగా, ఆయా మార్గాలకు సంబంధించిన సూచిక బోర్డులను సక్రమంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తులకు ఈ సూచిక బోర్డులు స్పష్టంగా కనిపించాలనే చర్యలు చేపట్టాలని వివరించారు. సీసీ కెమెరాలను, కంట్రోల్ రూమ్‌లతో అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించి ఇతర శాఖల సమన్వయంతో అమ్మవారి ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డిఎస్పీ బి.రాజ శేఖర్, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పథకాల పంపిణీలో కూటమి ప్రభుత్వం విఫలం

* మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**పాతపట్నం, సెప్టెంబర్ 30 (వార్త):** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వందరోజుల పాలన పూర్తయినప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో విఫలమైందే కాకుండా ప్రజా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, అన్యాయాలు, అక్రమాలు ఆకృత్యాలు, అరాచకాలతో పాలన కొనసాగిస్తున్నారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రహరాజపాలెం గ్రామ సమీపంలోని జగనన్న కాలనీలో అర్చ్‌పై ఉన్న వై.ఎస్.ఆర్ జగనన్న కోలనీ పేరును తొలగించడమే దీనికి నిదర్శమన్నారు. ప్రజా సంక్షేమ పాలకుడిగా, జననేతగా పేరు సంపాదించుకున్న జగనన్న పేరును చూసి కూటమి ప్రభుత్వ పాలకులు, కార్యకర్తలు జీర్ణించుకోలేక లేకపోతున్నారని ఆమె అన్నారు. సంపద సృష్టిస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం, ప్రజలకు మంచి పాలనందిస్తామని ప్రగల్బాలు పలికారని, ఈ అబద్ధపు హామీలకు ఆకర్షితులై మిమ్మల్ని నమ్ముకుని మీకు అధికారం ఇచ్చిన ఈ రాష్ట్ర ప్రజలకు చేతనైతే మీకు సాధ్యమైనంత మంచి చేయాలి కానీ ఇలా ప్రజల, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే కార్యకలాపాలు చేపడితే ఉపేక్షించేది లేదని కూటమి ప్రభుత్వ పాలకులకు రెడ్డి శాంతి హెచ్చరించారు.



## రాజు కుటుంబ సభ్యులకు రెడ్డి శాంతి పరామర్శ

భగంతర గ్రామానికి చెందిన వంగ్రాడ రాజు ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం భగంతర గ్రామంలో రాజు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపిపి దొర సావిత్రమ్మ, వైకాపా మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, వైకాపా నాయకులు ప్రవీణ్, మోహన్, రాము, తదితరులు ఉన్నారు.

# మొక్కుబడిగా మున్సిపల్ సమావేశం

### సమస్యలు పరిష్కరించలేని సమావేశాలు ఎందుకని సభ్యుల నిలదీత



**పలాస, సెప్టెంబర్30 (వార్త):** మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల జరుగుతున్న మున్సిపాలిటీ సాధారణ సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్నాయని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కౌన్సిల్ సమావేశములో. ప్రజా సమస్యలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం ఆచరణలో అమలు కాకపోవడం జరుగుతుందని పలవురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. విద్యుత్ అంతరాయాలకు సంబంధించి విద్యుత్ అధికారికి తెలియజేసినా పట్టించుకోవడంలేదని కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ



చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. మరో కౌన్సిలర్ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ మా వార్డులో కుక్కలు బెడద అధికంగా ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. అంతే కాకుండా ప్రతి కౌన్సిల్ మీటింగ్‌లోను అభివృద్ధి పనులకు ప్రతిపాదన చేయడమే తప్ప నిధులు మంజూరు కావడం లేదని సభ్యులు ప్రశ్నించారు. వీధుల్లో లైట్లు వెలగడం లేదని ఎన్ని సార్లు చెప్పిన విద్యుత్ శాఖాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎం.రామారావు, అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపురంలో నేటి నుంచి కొత్తమ్మ తల్లి ఉత్సవాలు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 30 (వార్త):** శివ రాంపురం గ్రామంలో వెలసి కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన కొత్తమ్మ తల్లి ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. కొత్తమ్మ తల్లి ఆల యం 17వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులు పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నారు. ఆలయం శుభ్రపరచి విద్యుత్ దీపా లతో సుందరంగా అలంకరణ చేశారు. ఆలయం ధర్మకర్త చిన్నప్పన్న ఆధ్వర్యంలో గ్రామస్తులు సహ కారంతో ప్రతి ఏటా ఈ ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవాలలో పరిసర గ్రామాల నుంచి భక్తులు ఎక్కువగా పాల్గొని జయప్రదం చేయాలనీ ధర్మకర్త కోరారు. ఈ ఉత్స వాలు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు.

## 5న రట్టిలో జిల్లాస్థాయి ప్రతిభా, క్విజ్ పోటీలు

**మందస, సెప్టెంబరు 30(వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన భేతాళపురం పంచాయతీ రట్టి గ్రామంలో ఈనెల 5న జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షా పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు వివేకానంద యువజన సేవా సంఘం, రట్టి ప్రజలు తెలిపారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉదయం 9.30 గంటలకు స్థానిక ఎంపీయూపీ పాఠశాల వద్ద కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు జరిగే ప్రతిభా పరీక్షా పోటీలకు ఒక పాఠశాల నుంచి ఎన్ని టీంలైనా పాల్గొనవచ్చన్నారు. ప్రతీ టీంనకు నలుగురు విద్యార్థులు మాత్రమే ఉండాలన్నారు. ప్రశ్నాపత్నం తెలుగు ఉంటుందన్నారు. మొత్తం 60 ప్రశ్నలుంటాయని, తెలుగు, ఇంగ్లీషు, గణితం, సైన్స్, జీకే, కరెంట్ అఫైర్స్, మైథాలజీలపై సెప్టెంబరు వరకు జరిగిన సిలబస్పై టెస్ట్ ఉంటుందన్నారు. గణితం, ఇంగ్లీషులకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.3,516లు రూ.2,516లు, రూ.1,516లు, 4 నుంచి 10వ స్థానాలకు పొందిన జట్లుకు రూ.616లతో ప్రతీ టీంనకు షీల్డ్ లు కూడా అందజేస్తామన్నారు. హైస్కూలు స్థాయి విద్యార్థులకు జరిగే క్విజ్ పోటీలకు ఒక పాఠశాల నుంచి ఎన్ని టీంలైనా పాల్గొనవచ్చన్నారు. ప్రతీ టీంనకు ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉండాలన్నారు. ప్రశ్నాపత్నం తెలుగు/ఇంగ్లీషు మీడియంలలో ఉంటుందన్నారు. తెలుగు, ఇంగ్లీషు, గణితం, సైన్స్, సోషల్, జీకే, కరెంట్ అఫైర్స్, మైథాలజీలపై స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందన్నారు. సెప్టెంబరు వరకు జరిగిన సిలబస్పై టెస్ట్ ఉంటుందన్నారు. ఎంపిక కాబడిన 10 టీంలకు క్విజ్ నిర్వహించబడుతుందన్నారు. తెలుగు, మైథాలజీ, ఇంగ్లీషు, గణతం, సైన్స్, సోషల్, జీకే, కరెంట్ అఫైర్స్, ఫోటో క్విజ్, రాపిడ్ రౌండ్ అంశాలుంటాయన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ బహుమతులుగా రూ.5,516లు, రూ.4,516లు, రూ.3,516లు, రూ.1,116లతో పాటు షీల్డ్ లు కూడా అందజేస్తామన్నారు. న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. పాల్గొన టీంలు 9550908713, 7082209340, 9000536625, 9701224308 నంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## విద్యార్థుల మానవహారం

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 (వార్త):** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు పాఠశాలలో స్వచ్ఛత హి సేవా క్యాంపెయిన్ – 2024 కార్యక్రమాలలో భాగంగా జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సెక్రెటరీ, సీఈవో జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో మానవహారాన్ని నిర్వహించారు. పాఠ శాల మైదానంలో విద్యార్థులు మానవహారంగా ఏర్ప డ్డారు. స్వచ్ఛభారత్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ.. పాఠ శాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛతపై విద్యార్థుల్లో మరింత చైతన్యం కలిగించేందుకు మనవ హారాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.




# సంగమేశ్వరునికి పూజలు


వంగర, సెప్టెంబర్ 30 (వార్త): సంగాం సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.గణపతిరావు ఆధ్వర్యంలో సోమవారం సోమవారం శివునికి పూజలు నిర్వహించారు. భక్తులు శివాలయంలో శివునికి ప్రీతికరమైన ప్రసాదాలను పెట్టి శివ పూజలు జరిపారు. అనంతరం శివుని ప్రసాదాలను స్వీకరించారు. ముందుగా మూడు నదులు కలిసే త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించి తదనంతరం శివునికి పూజలు నిర్వహించారు. భక్తులు వచ్చి పూజలు చేశారు.





# భూమి ఫుల్.. ఆన్‌లైన్‌లో నిల్..!

## ఓ రైతు కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు









వంగర, సెప్టెంబర్ 30 (వార్త): తన కున్న భూమిని తన పేరున ఆన్లైన్‌లో నమోదు చేసేటట్లు చూడాలని సోమవారం వంగర మండలంలో మాగ్గూరు గ్రామ రైతు దత్తి ఎళ్లన్నాయుడు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఆ రైతుకు వంగర మండలంలో గల రెండు గ్రామాలు మగ్గూరు, సంగాం గ్రామాల్లో 1.60 ఎకరాల విలువైన సాగు భూమి ఉంది. ఇందులో సెంట్ పొలం కూడా ఆయన పేరున ఆన్లైన్‌లో లేక పోవటం ఆయన దురదృష్టకరంగా చెప్పక తప్పదు. ఉన్నటువంటి పొలం తన పేరున ఆన్లైన్‌లో లేకపోవటంతో ఆయనకి భూమి ఉన్నప్పటికీ ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందటం లేదని కలెక్టర్‌కు ఆయన దృష్టికి తీసుకెళ్లి వివరించారు.

ప్రభుత్వ పథకాలు భూమి ఉన్న రైతుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన నుండి ఆయనకు ఒక్క పైసా కూడా అందకపోవటంతో చేసింది లేక నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుకెల్లారు. నేల రోజుల్లో మీ సమస్యను పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తెలిపినట్లు దత్తి ఎళ్లన్నాయుడు చెప్పారు. రీసర్వే చేసిన నూ కూడా తన పేరున ఆన్లైన్‌లో తన భూమి తన పేరున నమోదు కాలేదని ఆయన అవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు రైతు భరోసా, తదితర ఎటువంటి లబ్ది చేకూరలేదని ఆందోళన చెందుతున్నారు. తనకు మండలంలో సంగాం గ్రామ సరిహద్దులో సర్వే నంబర్ 108-1లో 1.24 ఎకరాల పంట పొలం, మగ్గూరు గ్రామ బౌండరీలో సర్వే నెంబర్లు ఎ 38-1 2లో 12 సెంట్లు, 206లో 16 సెంట్లు భూమి ఉంది. అయినప్పటికీ ఇంతవరకూ ఆ రైతుకు ఉపయోగం లేకుండా పోయింది.

# పౌష్టికాహారంతో తల్లులకు మేలు

## ఎమ్మెల్యే గోవిందరావు



మెళియాపుట్టి, సెప్టెంబర్ 30 (వార్త): పౌష్టికాహారంతో తల్లులకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలో గల వెలుగు కార్యాలయంలో పాతపట్నం, మెళియాపుట్టి సెక్టార్లో సోమవారం నాడు ఐసీడీఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం మాసోత్సవాల కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం లేకుండా మంచి సమాజాన్ని అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అనేక అంశాలను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఐసీడీఎస్ పీఓ విమలారాణి, ఐసీడీఎస్ సిబ్బంది, ఎంపీడీవో చంద్రకుమారి, వెలుగు ఏపీఎం లలిత, నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొరికిన ద్విచక్ర వాహన దొంగ



కొత్తూరు, సెప్టెంబరు 30 (వార్త): మండలంలోని పారాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం 5 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచ్రవాహనం దొంగతనం జరిగింది. బాధితులు కొత్తూరు పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయగా రెండు రోజుల్లోనే కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ ఆదేశానుసారం ఎస్సై అహమ్మద్ మరియు సిబ్బంది ఎంతో చాకచక్యంతో ట్రేస్ చేసి దొంగను పట్టుకున్నారు. దొంగతనం చేసిన దొంగ మన్యం జిల్లాలో పాలకొండకు చెందిన తీగల మణి కుమార్ అనే వ్యక్తిగా గుర్తించారు. మణి కుమార్‌ను అరెస్ట్ చేసి అతని దగ్గర నుంచి ద్విచక్ర వాహనం, 5 మొబైల్ ఫోన్లు స్వాధీన పరచుకొని అనంతరం కోర్ట్ లో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందని కొత్తూరు ఎస్సై ఎం.ఎ అహమ్మద్ తెలిపారు.

# మెరిసిన ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు







శ్రీకాకుళం, సెప్టెంబర్ 30 (వార్త): స్థానిక బగ్గు సరోజిని హాస్పిటల్ ఎదురుగా గత 4 సంవత్సరాలుగా నడుపుతున్న ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ విద్యార్థులు అద్భుత విజయం సాధించారు.

తమ అకాడమీలో శిక్షణ పొందిన ముగ్గురు యువ క్రికెటర్స్ బీసీసీఐ నిర్వహిస్తున్న అండర్ 19 వినూ మన్కడ్ ట్రోఫీ 2024 -25 గాను తమ అకాడమీ నుండి ఎంపిక అయిన సందర్భంలో ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ కోచ్‌లు శ్రీనివాస, శ్రీచరణ్ వారికి అభినందలు తెలిపారు. అలాగే వారి అకాడమీ నుండి అండర్ 15 సెలెక్ట్ అయిన మహిళా యువ క్రికెటర్స్‌కు కూడా ఈ సందర్భంగా వారు అభినందలు తెలియజేసారు. తాము మరింత బాధ్యతగా పని చేసి రాబోయే రోజులలో మరంత యువ క్రికెటర్స్‌కు అద్భుత శిక్షణ ఇచ్చి వారి భవిష్యత్తుకు భరోసాగా ఉంటామని అన్నారు.

శ్రీకాకుళం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవడానికి తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

# విద్యార్థుల అభ్యాసన పట్ల శిక్షణ



నరసన్నపేట, సెప్టెంబర్ 30 (వార్త): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభ్యాసనపై శిక్షణ ఇస్తున్నామని సీఆర్టీటీ కామేశ్వరరావు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నరసన్నపేట మండలం సుందరాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో నేరుగా బోర్డుపై అభ్యసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు. దీనివలన విద్యార్థులలో చదువు పట్ల అవగాహన పెరగడంతో పాటు జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందన్నారు.

# పారాలీగల్ వాలంటీర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తూరు, సెప్టెంబర్ 30, (వార్త): పారా లీగల్ వాలంటీర్లు నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కొత్తూరు మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.మణి తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వయోవృద్ధులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు మరియు న్యాయ విద్యార్థులు, సేవా దృక్పథం కలిగిన వారు, మైత్రి సంఘ సభ్యులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, వైద్యులు అర్హులు అన్నారు. అభ్యర్థులు కనీస విద్యార్హత టెన్త్ లేదా మెట్రిక్యులేషన్. కొత్తూరు, హిరమండలం మరియు భామిని మండలాల్లో నివాసితులైన ఉండాలని తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు, విద్యార్హత సంబంధ పత్రములతో స్థానిక మండల న్యాయ సేవాధికారసంస్థ కార్యాలయం లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 5వ తేదీ లోగా స్థానిక కొత్తూరు కోర్టులో గల మండల న్యాయ సేవాధికార సంస్థ విభాగంలో దరఖాస్తులను అందజేయాలని వీరికి జీతభత్యాలు గాని,




వేతనములు ఎటువంటివి చెల్లించబడవని కొత్తూరు మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్. మణి తెలియజేశారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

సారవకోట, సెప్టెంబర్ 30 (వార్త): సారవకోట మండల కేంద్రంలో ఆఫిషియల్ కాలనీలో ఉన్న పలు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సోమవారం స్థానికులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కాలనీకి వెళ్లే మార్గం చాలా సన్నగా ఉంటుందని, దానికి తోడు విద్యుత్ స్తంభం రోడ్డుపై ఉందని అన్నారు. బైకులు, ఆటోలు వెళ్లేందుకు అవకాశం లేదని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## సర్కార్ మారింది.... ధరల తగ్గింపు మాటేంటి....?

### నింగినంటిన నిత్యావసర ధరలు
### ఏం కొనాలి....ఏం తినాలి
### వంటింట్లో ధరలు మంటలు
### దసరా పూట పచ్చడి మెతుకులేనా...?

పలాస, సెప్టెంబర్ 30 (వార్త): మారింది అన్నావు ఎక్కడ మారింది.. తాము వస్తే వంట ఇంట్లో మంటలు ఉండవని, ధరలు తగ్గిస్తామని ఎన్నికల్లో కూటం ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే అధికారం చేపట్టిన మూడు నెలల తర్వాత వంటింట్లో మాటలు రేగుతూనే ఉన్నాయి . నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. మొన్న వంట నూనెలు.. నేడు నాణ్యమైన బియ్యం ధరలు తార స్థాయి చేరుకున్నాయి. దీనివల్ల సామాన్య మధ్యతరగతి వర్గాలపై తీవ్ర ఆర్థిక భారం పడ నుందని వామపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు అమ్ముతున్న వార్తకులు పై చర్యలు లేవు. ప్రభుత్వాలు మారిన సామాన్య మధ్య తరగతి వర్గాలకు నిత్యావసర ధరలు రోజు రోజు కు పెరుగు





తున్నాయి. కేంద్రం విదేశీ సుంకము లో వర్తకులకు మేలు చేసే విదంగా జీవో తీసుకొచ్చారు. ఆ జేఓ వల్ల వంట నూనెలు అమాంతంగా పెరిగిపోయాయి. కేజీ దగ్గర 20నుంచి ముప్పై వరకు ధరలు పెంచారు. అలాగే నాణ్యమైన బియ్యం ధర కూడా భారీగా పెగిరింది. దీనికి తోడు కందిపప్పు కేజీ 200 పైనే ఉంది అలాగే మినపప్పు కేజీ 70 రూపాయలు ఉంది. ఉల్లిపాయల ధర 60 రూపాయలు దాటింది అలాగే వెల్లు అల్లము 200 కేజీకి పైకి వెళ్ళింది ఇలా ఏది కొనేందుకు సామాన్య మధ్యతరగతి, మధ్య తరగతి వర్గాలు రోజంతా సంపాదించింది నిత్యావసర ధరలకే చాలడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వస్తే సామాన్య మధ్యతరగతి వర్గాలకు మేలు జరుగుతుందన్న ఆశాభావంతో ఉన్నా నిరాశే మిగిలింది. పెరిగిన ధరల విషయంలో అయోమయంలో ఉన్నామని బాధితులు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి అయినా ప్రభుత్వం ప్రజలుకు నిత్యవసర ధరలు తగ్గేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30, (వార్త): మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ బాలికలకు సమావేశం ఏర్పాటు చేసారు. మాదక ద్రవ్యాలను (మత్తు పదార్థాలను) వినియోగించరాదని, వినియోగించిన వ్యక్తులను గుర్తించిన ఎడల తక్షణ సమాచారము పోలీసులకు తెలియజేయాలని, మాదకద్రవ్యాల వలన వచ్చే నష్టాలను వివరించారు. (నష ముక్త భారత్ అభియాన్ )లో తెలియజేసి బాలికలచే మానవహారము ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు గగన కుమారి, సిబ్బంది, సూపర్వైజర్ నీలవేణి, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కూరగాయల సాగు



జలుమూరు, సెప్టెంబర్ 30 (వార్త): ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కూరగాయల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ఈ కూరగాయలను అందించే విధంగా కృషి చేస్తున్నారు. జలుమూరు మండలం తిమడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఉపాధ్యా యులు పాఠశాల ఆవరణలో కూరగాయల సాగు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో అరటి, బెండ, బీర, వంకాయ పండిస్తున్నామని వారు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు పోలాకి విద్యార్థులు

పోలాకి, సెప్టెంబర్ 30 (వార్త): రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.నీలం తెలిపారు. పోలాకి మండలం ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నెట్ బాల్ సెలక్షన్‌లో భాగంగా అండర్ -19 విభాగంలో కె.జోత్స్న, బి.హేమలత ఎంపిక అయ్యారన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పాఠశాలలో వారిని అభినందించారు.



## బారువలో స్వచ్ఛతా హీ సేవ

సోంపేట, సెప్టెంబర్ 30 (వార్త): బారువ మేజర్ పంచాయతీ ఈఓపీఆర్డీ వెంకట సాయి పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద తయారీ విధానంపై, పారిశుద్ధ్య కార్యక్రమాలపై గ్రామ ప్రజలతో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకులు బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్రీనివాసరావు మాట్లాడుతూ మన పరిసరాలను ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నివాసాల నుంచి చెత్తను బయటకు పడ వేయకుండా, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగిస్తే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సంపదను ఎలా తయారు చేయవచ్చునో,




అదేవిధంగా మన పరిసరాలను కూడా పరిశుభ్రముగా ఉంచుకోవడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి యర్ర రజని, కూటమి నాయకులు రాజేష్ కన్నా, లక్ష్మీనారాయణ, అనింగి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413